గ్రేటర్‌కు రూ.12వేల కోట్లు

- బడ్జెట్‌లో మూసీ, హైడ్రా,హెచ్‌సిటీలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- జిహెచ్‌ఎంసికి 3,101 కోట్ల నిధులు కేటాయింపు
- మూసీ ప్రక్షాలను 1500..మెట్రోకు 1150కోట్లు
- హెచ్‌ఎండీఏకు 700కోట్లు... జలమండలి 5470కోట్లు
- ప్రభుత్వ ఆస్థులు రక్షించే హైడ్రాకు 121.68కోట్ల నిధుల కేటాయింపు

హైదరాబాద్, మార్చి 19,ప్రభాతవార్త: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌పై బడ్జెట్‌లో ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. మహానగరాభివృద్ధి కోసం ఎప్పుడు లేని విధంగా 10 వేల కోట్లకు పైగా కేటాయించింది. దేశంలోని ప్రధాన నగరాల్లో ఒకటైన హైదరాబాద్ అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు నిధుల కేటాయింపుపై ప్రత్యేక దృష్టి సారించింది. పారిశుద్ధం, మురుగు నీరు, తాగునీటి వ్యవస్థలు గత పదేళ్లలో అత్యంత నిర్లక్ష్యానికి గురైనట్లు విమర్శించిన ప్రభుత్వం మితి మీరిన కాలుష్యంతో మూసీ, హుస్సేన్ సాగర్ విషతుల్యంగా మారాయని తెలిపింది.ఈనేపథ్యంలో నగరాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. జీహెచ్ ఎంసీ, హెచ్ఎండీఏ, జలమండలి, మెట్రో రైల్ తో పాటు మూసీ ప్రక్షాళన, హెచ్ సిటీ, ఫోర్త్ సిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించింది. మూసీ రివర్ ఫ్రంట్‌తో పాటు హెచ్‌సిటీ, నగర వాసుల దాహర్తి తీర్చేందుకు సుంకిశాల నీటి తరలింపునకు ప్రభుత్వం బడ్జెట్‌లో గణనీయంగా నిధులు కేటాయించింది. ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి కూడా భారీగా నిధులను బడ్జెట్‌లో పొందుపరిచారు.. గత ఏడాదితో పోల్చితే జీహెచ్ ఎంసీ కేటాయించిన నిధులు తక్కువే అయినా, హెచ్ సిటీ పనులకు అధిక నిధులు కేటాయించి వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో ప్రస్తుతమున్న పాలక మండలి పదవీ కాలం ముగియకముందే అభివృద్ధి పనులు ప్రజలకు కన్పించే స్థాయిలో నిర్వహించి, ఆ తర్వాత ఎన్నికలకు వెళ్లాలని సర్కారు వ్యూహం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది.

జిహెచ్‌ఎంసికి రూ.3101 కోట్లు..

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసి)కి రాష్ట్ర ప్రభుత్వం 2025-25 బడ్జెట్ లో రూ. 3,101.21 కోట్లు నిధులు కేటాయించింది. ఈ సారి బడ్జెట్ లో రూ.7,208 కోట్లు కేటాయించాలని జీహెచ్‌ఎంసీ సర్కార్‌కు ప్రతిపాదనలు పంపింది. గత ప్రభుత్వం గడిచిన 10 ఏళ్లలో జీహెచ్‌ఎంసీని అసలు పట్టించుకోలేదు. దీంతో గతంలో చేపట్టిన ప్రతి ప్రాజెక్టుకు జీహెచ్‌ఎంసీ అప్పులు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి బడ్జెట్ లో రూ.3,065 కోట్లను కేటాయించింది. ఇందులో రూ.1600 కోట్లు ఇప్పటికే రిలీజ్ చేయగా..వీటిలో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.411 కోట్లు మరోవారం లో రానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ముందు నుంచి హైదరాబాద్ డెవలప్ మెంట్ పై తప్పనిసరి తమ ముద్ర ఉంటుందని చెబుతున్న విధంగానే నిధులను కేటాయించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్, అండ్ ట్రాన్ ఫర్మేటివ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (హెచ్ సిటీ) కోసం మరోసారి రూ.2654 కోట్లు కేటాయించింది. హెచ్ సిటీలో భాగంగా ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం కేబీఆర్ పార్కులు పనులు స్పీడప్ చేయడానికి ఈ కేటాయింపులు ఎంతో ఉపయోగపడున్నాయి. దీంతో పాటు మిలియన్ ప్లస్ సిటీలకు సంబంధించి ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ రూ.419 కోట్లను కేటాయించింది. ప్రొఫెషన్ ట్యాక్స్ కింద రూ.10 కోట్లు, భూసేకరణకు రూ.18.11 కోట్లు మోటార్ వెహికిల్ కంపెన్సేషన్ కింద రూ.10 లక్షలను కేటాయించింది.

జలమండలికి 5470...హెచ్‌ఎండీఏకు 700కోట్లు కేటాయింపు..

జలమండలికి సుంకిశాల వాటర్ ప్రాజెక్టుకు రూ. 3085,గోదావరి జలాల తరలింపు ప్రాజెక్టు3కు రూ. 1450 కోట్లు, కాగా, సిటీలో చేస్తున్న ఫ్రీ వాటర్ సప్లై స్కీమ్ కు రూ. 300 కోట్లు ,జల మండలిలో ఇతర అభివృద్ధి పనుల కోసం రూ. 635 కోట్లను కేటాయిస్తూ ఒక్క జలమండలికి రూ. 5470 కోట్లను కేటాయించింది. దీంతో పాటు హెచ్‌ఎండీఏకు రూ. 500 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ. 200 కోట్లతో కలిపి మొత్త రూ. 700 కోట్లు కేటాయించింది. దీంతో పాటు మూసీ నది ప్రాజెక్టుకు రూ 1500 కోట్లను బడ్జెట్ లో కేటాయింపులు జరిపారు.

మెట్రో 1150కోట్లు..హైడ్రా 121.86కోట్లు

ట్రై సిటీల్లో సర్కారు ఆస్తులైన చెరువులు, కుంటలను కాపాడేందుకు ఏర్పాటైన హైడ్రా కు గత సంవత్సర బడ్జెట్ లూ రూ. 200 కోట్లను కేటాయించిన సర్కారు ఈ సారి రూ.121.86 కోట్లను కేటాయించారు. అలాగే మెట్రో రైలు రెండో దశ విస్తరణలో భాగంగా ఎయిర్ పోర్టు వరకు మెట్రో విస్తరణకు 100 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు 500 కోట్లు, ఓల్డ్ సిటీలో మెట్రో విస్తరణకు 500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్ పోర్టు సిస్టమ్ కోసం 50 కోట్లతో పాటు ఔటర్ రింగు రోడ్డు అభివృద్ధి కోసం 200 కోట్ల రూపాయల నిధులను కేటాయించింది

పాతబస్తీలో పదోతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు

-చార్మినార్,బహదూర్‌పుర,బండ్లగూడ జోన్ పరిధిలలో 22714 మంది విద్యార్థులు,123 పరీక్షా కేంద్రాలు

చార్మినార్,మార్చి 19 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్, బండ్లగూడ,బహదూర్‌పుర జోన్ పరిధులలో 22,714 మంది విద్యార్థులు పదివ తరగతి పరీక్షలు రాయనున్నారు.మార్చి నెల 21వ తేదీ నుంచి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు జరగనున్న పదోతరగతి పరీక్షలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండఅన్ని ఏర్పాట్లు చేశామని మూడు జోన్ల ఉప విద్యా శాఖాధికారులు వెల్లడించారు. బహదూర్‌పుర, చార్మినార్,బండ్లగూడ జోన్ పరిధులలోని 123 పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలను నెలకొల్పారు. బహదూర్‌పుర జోన్ పరిధిలోని 27 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 802 మంది విద్యార్థులు 6 గురుకుల పాఠశాలలో 296 మంది,ఎయిడెడ్ హైస్కూళ్లలో 248 మంది విద్యార్థులు,ప్రైవేట్ హైస్కూళ్లలో 10,210 మంది విద్యార్థులు పదివ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని,60 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని బహదూర్‌పుర జోన్ ఉప విద్యాశాఖాధికారి కె.పోమ్య నాయక్ తెలిపారు.బహదూర్‌పుర జోన్ పరిధిలోని ప్రభుత్వ,ఎయిడెడ్,ప్రైవేట్,సప్లమెంటరీ విద్యార్థులు కలిసి 11,105 మంది విద్యార్థులు పదివ తరగతి పరీక్షలు రాయనున్నారని ఆయన తెలియజేశారు.చార్మినార్ జోన్ పరిధిలో మొత్తం 3527 మంది విద్యార్థులు పదివ తరగతి పరీక్షలకు హాజరుకానున్నారని జోన్ ఉప విద్యాశాఖాధికారి సుజాత తెలిపారు.వీరిలో 16 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో 381 మంది విద్యార్థులు,6 ఎయిడెడ్ హైస్కూళ్లలో 53 మంది విద్యార్థులు,11 మైనార్టీ గురుకుల పాఠశాలలో 598 మంది విద్యార్థులు, ప్రైవేట్ హైస్కూళ్లలో 2495 మంది విద్యార్థులు ఉన్నారని,20 పరీక్షా కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయటం జరగిందని చార్మినార్ జోన్ ఉప విద్యాశాఖాధికారి సుజాత తెలియజేశారు.బండ్లగూడ జోన్ పరిధిలో పదివ తరగతి పరీక్షలకు 14 ప్రభుత్వ,8 గురుకుల పాఠశాలలు,108 ప్రైవేట్ హైస్కూళ్లకు చెందిన 8082 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 549 మంది బాలురు,బాలికలు పదివ తరగతి పరీక్షలు రాయనున్నా రని బండ్లగూడ జోన్ ఉప విద్యాశాఖాధికారి ఆదిత్య వర్దన్ రాజు వెల్లడించారు. చార్మినార్,బహదూర్‌పుర,బండ్లగూడ జోన్ పరిధులలో 22 714 మంది విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షలు రాయనున్నారు.

అక్రమ ఇసుక వ్యాపారానికి అడ్డుకట్ట వేస్తున్నాం

- రాష్ట్ర మినరల్ డెవలప్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్
- వట్టినాగులపల్లిలో సాండ్ బజార్ ప్రారంభం

నార్సింగి, మార్చి 19 ప్రభాతవార్త : ఇసుక అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేస్తూ, చాలా తక్కువ ధరకు నేరుగా వినియోగదారులకే ఇసుకను విక్రయించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర మినరల్ డెవలప్ కార్పోరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామం సబ్‌స్టేషన్ వద్ద "సాండ్ బజార్"ను టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్ తదితరులతో కలిసి అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సాండ్ బజార్‌ల వలన అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటు నేరుగా కస్టమర్‌కే తక్కువ ధరకే ఇసుక అందించబడుతుందన్నారు. ఈ సాండ్ బజార్‌లు ప్రజలందరికి అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ఔటర్ రింగ్ రోడ్డు లోపల ప్రతీ 30.కిలోమీటర్లకు ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ మినరల్ డెవలప్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఈ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ

వట్టినాగులపల్లిలో సాండ్ బజార్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర మినరల్ డెవలప్ కార్పోరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ తదితరులు.

కేంద్రాల వద్ద రూ.16.వందలకు ఒక టన్ను దొడ్డు ఇసుక, రూ.18.వందలకు ఒక టన్ను సన్న ఇసుక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 24/7 గంటలు ఇక్కడ ఇసుకను బుకింగ్ చేసుకునే వెసలుబాటు కల్పించాడం జరిగిందని, ప్రజలందరూ ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

-విందులో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్,డిజిపి జితేందర్,నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్

చార్మినార్,మార్చి 19 ప్రభాతవార్త : హైదరాబాద్ నగరం మత సామరస్యానికి ప్రతీకని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం నగర పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో చార్మినార్ సమీపంలోని చౌమహల్లా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఎలాంటి పండుగలైన ప్రతీ ఒక్కరూ కలిసి మెలిసి జరుపుకుంటారని తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ ప్రజలు కలిసి మెలిసి ఉత్సవాలను జరుపు కుంటున్నారని,శాంతి.మత సామరస్యం కోసం అందరూ కృషి చేయాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జామైనిజామియా వైస్ ఛాన్సిలర్ మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్,రాష్ట్ర ఎస్‌సి.ఎస్‌టి,బిసి,మైనార్టీల శాఖల సలహాదారులు మహ్మద్ షబ్బీర్‌అలీ,నగర అదనపు పోలీస్ కమిషనర్లు విక్రమ్ సింగ్ మాన్,మేజర్ జనరల్ అజయ్ విశ్రా,(జిఓసి),ఎంఐఎం శాసన

చౌ మహల్లా ప్యాలెస్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర డిజిపి జితేందర్,నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ తదితరులు

సభ్యులు అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల,మేరాజ్ హులుస్సేన్,మీర్ జుల్పికర్ అలీ,దక్షిణ మండలం డిసిపి స్నేహా మెహ్రా,రిటైర్డ్ పోలీస్ అధికారి ఎకె ఖాన్ తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

చెరువుల అభివృద్ధికి ఆటంకాలు లేకుండా చేస్తాం

-సిఎస్ఆర్ నిధులతో ముందుకు రావాలి
-కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలకు హైడ్రా పిలుపు

హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: ఔటర్ రింగు రోడ్డు పరిధిలో చెరువుల అభివృద్ధికి ఉన్న ఆటంకాలన్నీ తొలగిస్తామని అందుకు సిఎస్ ఆర్ నిధులతో కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పిలపునిచ్చారు. చెరువుల సుందరీకరణకే కాకుండా చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని ఆయా సంస్థలకు సూచించారు. ఈమేరకు బుధవారం బుద్ధభవన్ లో చెరువుల అభివృద్ధికి సీఎస్ ఆర్ నిధులు వెచ్చిస్తున్న, వెచ్చించడానికి సిద్ధంగా ఉన్న దాదాపు 72 సంస్థల ప్రతినిధులతో రంగనాథ్ సమావేశమయ్యారు. జిహెచ్‌ఎంసీ లేక్స్ విభాగం అదనపు కమిషనర్ కిల్లు శివకుమార్‌నాయుడు,తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ సీఎస్ఆర్ వింగ్ డైరెక్టర్ అర్చనా సురేష్‌తో పాటు హెచ్‌ఎండీఏ, జీహెచ్ ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాదాపూర్‌లోని సున్నం చెరువు, తమ్మిడికుంట, కూకట్‌పల్లిలోని నల్ల చెరువు, ఉప్పల్‌లోని నల్లచెరువు, అంబర్‌పేటలోని బతుకమ్మకుంట, పాతబస్తీలోని బమ్రుక్‌ఉద్దీన్ దౌలా చెరువులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఔటర్ రింగురోడ్డు పరిధిలో 1025 చెరువులుండగా.. ఇందులో 61 శాతం జాడ లేకుండా ఉన్నాయని.. ఉన్న 39 శాతం చెరువులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చెరువుల్లో పూడిక తీయడం, చెరువులోకి మురుగు రాకుండా కాలువలను డైవర్ట్ చేయడం, ఎస్‌టీపీల ఏర్పాటుతో మంచినీటి చెరువులను తయారు చేయడం అందరి లక్ష్యం కావాలన్నారు. చెరువు అభివృద్ధితో ఆయా సంస్థలకు మంచిపేరు రావాలనేదే హైడ్రా ప్రయత్నమని కాని అక్కడ కొంత భూమిని సొంతం చేసుకోవాలనే ప్రయత్నాలను హైడ్రా అడ్డుకుంటుందన్నారు. చెరువులు అభివృద్ధి చేస్తున్న సంస్థలకు క్షేత్ర స్థాయిలో ఎదురౌతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ, ఆక్రమణల తొలగింపు, మురుగు కాలువలను మళ్లించడం, అనుమతుల కోసం వివిధ శాఖల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఇబ్బందిగా ఉందని పలు సంస్థల ప్రతినిధులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు.



వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశమైన హైడ్రా కమిషనర్ రంగనాథ్

అటంకాలన్నీ తొలగిస్తాం..

చెరువుల అభివృద్ధికి ఉన్న ఆటంకాలన్నీ తొలగిస్తామని వివిధ శాఖల మధ్య సమన్వయ పాత్ర హైడ్రా పోషిస్తుందని రంగనాథ్ తెలిపారు. సింగిల్ విండో మాదిరి అనుమతులు మంజూరయ్యేలా చూస్తామని మీరు పూర్తిస్థాయిలో చెరువులను తీర్చిదిద్దాలని సూచించారు. మురుగు కాలువల మళ్లింపు, ఎస్‌టీపీల ఏర్పాటు, ఇలా వరుసగా 5 ఏళ్లు నిర్వహణకు బాధ్యత తీసుకోవాలన్నారు. పెద్దచెరువుల అభివృద్ధికి నాలుగైదు సంస్థలు కలసి ముందుకు రావాలని , అప్పుడు నిధుల ఇబ్బంది ఉండదన్నారు. ఐటీ కారిడార్‌లోనే కాకుండా.. నగరం నలువైపులా ఉన్న చెరువుల అభివృద్ధికి సంస్థలు ముందుకు కమిషనర్ కోరారు.

గాజులరామారం, కుత్బుల్లాపూర్ సర్కిళ్ల వద్ద మహిళల ఆందోళన

-గాజులరామారం డిప్యూటీ కమిషనర్ ఘెరావ్

కుత్బుల్లాపూర్, మార్చి 19 ప్రభాతవార్త

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బలహీన వర్గాల సర్వే పూర్తయిందనిపించారు. అయితే కులగణనలో పాల్గొన్న డాక్వా, పొదుపు సంఘాల వారు ఈ సర్వే నిర్వహించారు. కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లలో సుమారు 680మంది ఈసర్వేలో పాల్గొనగా అందులో కొంతమంది సర్వే నిర్వహించిన వారికి వ్యయం ముట్టగా సుమారు రెండు వందలమంది మహిళలకు చేసిన కష్టానికి డబ్బులు ముట్టలేదు. ఇదేమని అడిగితే మాకేం సంబంధంలేదంటూ చేతులెత్తేయడంతో దిక్కుతోచని స్థితిలో బుధ వారం సుమారు వందమంది మహిళలు జంటసర్కిళ్ల కార్యాలయాల ముం దు బైఠాయించి ఆందోళన నిర్వహించారు. దీనికితోడు గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి తమకు జరిగిన అన్యాయం గురిం చి వివరించగా తనకు ఆ సంగతి తెలియదని తాము పూర్తి విచారణ చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం చేస్తానని ఎంత హామీఇచ్చినా పెద్దఎత్తున మహిళలు ఉపకమిషనర్ మల్లారెడ్డిని ప్రశ్నించడంతో ఒకదశలో తనకు ఎలాంటి సంబందంలేదని చెప్పారు. దీనితో మహిళలు ఆందోళన నిర్వహించి న్యాయం జరిగేవరకు ఆందోళ నతప్పదని హెచ్చరించి వెళ్లిపోయారు.

ఎస్సీ వర్గీకరణ పత్రాలను దగ్ధం చేసిన మాల మహానాడు

వర్గీకరణ పత్రులను దగ్ధం చేస్తున్న వడ్లమూరి కృష్ణస్వరూప్, పబ్బతి శ్రీకృష్ణ

సైఫాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు కార్యకర్తలు బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట వర్గీకరణ తీర్మాన ప్రతులను దగ్ధం చేశారు. మాల మహానాడు జాతీయ కమిటీ గౌరవ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల జాతికి అన్యాయం చేసే విధంగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ చేసిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బొందపెడతామని హెచ్చరించారు. వర్గీకరణకు అనుకూలంగా మద్దతు ఇచ్చిన అన్ని రాజకీయ పార్టీల పైన మాలలు తిరుగుబాటు చేయడానికి మాల సమాజం రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎస్సీల జనాభా లెక్కలు లేవని, 2011 జనాభా ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చేయడం రాజకీయ కుట్రని విమర్శించారు. దీనిపైన ఉన్నత న్యాయ స్థానాల్లో సవాల్ చేస్తామని, వర్గీకరణ చట్టాన్ని అడ్డుకుంటామని చెప్పారు. మాలల పక్షాన చట్టసభలలో బలమైన గళాన్ని వినిపించాల్సిన మాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి హోల్‌సేల్‌గా అమ్ముడు పోయారని, మాలలకు ద్రోహం చేశారని, వెన్నుపోటు పొడిచారని, ఇలాంటి ద్రోహులకు మాల జాతి గట్టగా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ, నాయకులు గవ్వల శ్రీకాంత్, మద్దిల రాయప్ప, బండి ఈశ్వర్, దేవతి శ్రీనివాస్, చిప్పరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను కట్టని షాపులు సీజ్

అత్తాపూర్ మార్చి19, ప్రభాతవార్త : ఆస్తి పన్ను ఎప్పటికప్పుడు చెల్లించాలని లేకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని రాజేంద్ర నగర్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఎంఎం పహాడి ప్రాంతంలో ప్రపార్టీ ట్యాక్స్ కట్టని షాపులను డిసి ఆదేశాల మేరకు సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిసి రవి కుమార్ మాట్లాడుతూ....రాయితీ తర్వాత ఉన్న రూ.12లక్షల ప్రపార్టీ ట్యాక్స్ కట్టకపోవడంతో సీజ్ చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ కూడా తమ ఆస్తి పన్నును కట్టి అధికారులకు సహకరించాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కుళ్ళిపోయిన మాంసం ఉత్పత్తులు అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

పంజగుట్ట, మార్చి 19 (ప్రభాతవార్త): కుళ్ళిపోయిన మాంసం పదార్థాలను అమ్ముతున్న వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం మంగళ్‌హాట్‌కు చెందిన మమ్మద్ అఫ్రోజ్ అక్రమంగా హోలోసేల్ మార్కెట్ నుండి తక్కువ ధరకు గొర్రెలు మేకల పాత/చెడిపోయిన పశువుల మాంసాన్ని కొనుగోలు చేసి, మంగళ్‌హాట్‌లోని తన ఏ నుండి జడ్ వరకు ఉన్న గొర్రెలు మేకల మాంసపు దుకాణంలో చిస్టీ చమన్ దర్గాలో నిల్వ చేసినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది.. అంతేకాకుండా, వివాహ వేడుకలు, కార్యక్రమాలు హోటళ్లలో గొర్రెలు మేకల పాత/చెడిపోయిన పశువుల మాంసాన్ని సరఫరా చేస్తాడు . మానవ ప్రాణాలకు ముప్పు కలిగించడం ద్వారా అక్రమంగా డబ్బు సంపాదించడా నికి అలవాటు పడ్డాడు.కమిషనర్ టాస్క్ ఫోర్స్, సౌత్ వెస్ట్ జోన్ బృందం ,వెటర్నరీ డాక్టర్, గోషామహల్ సర్కిల్ 14, జీహెచ్ ఎంసీ, హైదరాబాద్ అధికారులు హైదరాబాద్‌లోని మంగళ్‌హాట్‌లోని చిస్టి చమన్ దర్గాలో ఉన్న ఏ నుండి జెడ్ వరకు గొర్రెలు మేకల ఆఫల్‌గా పేరున్న స్టైల్ చేయబడిన ఒక దుకాణంపై దాడి చేసి, మొహమ్మద్ అఫ్రోజ్ అనే (01) వ్యక్తిని అరెస్టు చేసి, రూ. 8,00,000/ విలువైన గొర్రెలు మేకల పాత/చెడిపోయిన ఆఫల్స్ (పాయా, ముడి, బీజా, గుర్దే, కాలేజీ వంటివి) దాదాపు 12 టన్నుల ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.గొర్రెలు మేకలను (పాయ, ముడి, బీజా, గుర్దే, కాలేజీ, ఇతరులు) అక్రమంగా నిల్వ చేసి అమ్ముతున్నట్లు/ చెడిపోయిన దొంగతనానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి (01) 12 టన్నుల గొర్రెలు మేకలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఆస్తి విలువ ఎనిమిది లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. అతని వద్ద నుండి.పాయ,తల,మెదడు,మూత్రపిండము,మేకలు మరియు గొర్రెల కాలేయం మరియు ఇతర పశువుల మాంసాలుమొత్తం బరువు సుమారు 12 టన్నులు మరియు దాదాపు 8 లక్షల విలువైనవి స్వాధీనం చేసుకున్నారు.అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అండె.శ్రీనివాస రావు సారధ్యంలో బృందం ఈ దాడులు నిర్వహించింది.

మద్యానికి బానిసై వ్యక్తి మృతి..

పేట్ బషీరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త : మద్యానికి బానిసైన ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమీర్ కుమార్ పహాడి (42) మద్యానికి బానిసై ఇంట్లో భార్య సూచిస్మిత గొడవపడ్డారు. సూచిస్మిత నాలుగు రోజుల క్రితం వాళ్ల స్వగ్రామమైన ఒరిస్సాకు వెళ్లిపోయింది. కాగా మంగళవారం సాయంత్రం సుమారు 9గంటలకు ఫోన్ చేసి మాట్లాడుకున్నారు. బుధవారం ఉదయం సూచిస్మిత ఫోన్ చేయగా అమీర్ కుమార్ పహాడి ఫోన్ రిసీవ్ చేయలేదు. ఈ విషయం పక్కింటివారికి తెలియజేయగా వారు సెక్యూరిటీ సహాయంతో బాల్కానీలో నుండి వెళ్ళి చూడగా అమీర్ కుమార్ పహాడి బెడ్‌రూమ్‌లో పడి ఉన్నాడు. వెంటనే 108కు కాల్ చేసి పిలిపించగా, వాళ్లు చెక్‌చేసి చనిపోయాడని నిర్ధారించారు. బహుశా అతిగా మద్యం సేవించడం వలన్ల అపస్మారక స్థితిలోకి వెళ్లి లేదా హార్ట్ స్ట్రోక్ వచ్చి రాత్రి మరిణించి ఉండవచ్చని తెలిపారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రానైట్ బండలు పడి వ్యక్తి మృతి..

పేట్ బషీరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త

ఎలాంటి సేఫ్టీ ప్రికాషన్స్ వాడకపోవడం వల్ల ప్రమాదవశాత్తు గ్రనైట్ బండలు మీదపడి ఊపిరాడక ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్‌లో నివాసం ఉంటున్న పప్పు యాదవ్ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలకు దండమూడి ఎంక్లోవ్‌లో లారీలో నుండి గ్రనైట్ బండలు దించే క్రమంలో ఎలాంటి సేఫ్టీ ప్రికాషన్స్ వాడకపోవడం వల్ల ప్రమాదవశాత్తు గ్రనైట్ బండలు మీదపడి ఊపిరాడక మృతి చెందాడు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యాక్టివాను ఢీకొట్టిన అగ్నిమాపక వాహనం

**-డ్యూటీకి వెళ్తున్న డాక్టర్ మృతి..మరొకరి పరి

బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించడంపై సిఎంకు కృతజ్ఞతలు

సైఫాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ శాసన సభ బిల్లు అమోదించడంపై అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టియుసి అధ్యక్షుడు గుంజ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చిన ఈ బిల్లు దేశానికే ఆదర్శమని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం, అభున్నతి కోసం రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు యావత్ బిసి లోకం కాంగ్రెస్ పార్టీ వెంటనే ఉంటుందని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెప్పారు. జనాభాలో బిసిలు ఎంత శాతమో అధికారంలో అంత భాగం అనే కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ ఆశయాలకు అనుగుణంగా రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో తగు చర్యలు చేపడుతున్నారని, ఇందులో భాగంగానే సమంగ్రంగా కులగణన సర్వే చేపట్టి విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించారని ఆయన గుర్తు చేశారు.

రాజీవ్ యువ వికాసం' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సైఫాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరుద్యోగ యువతకు వినూత్న పథకాలు ప్రవేశపెట్టాలని చేస్తున్న కృషిలో భాగంగా 'రాజీవ్ యువ వికాసం' అనే పథకాన్ని తీసుకువచ్చిందని దీన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి ఓబిసి సేల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్‌యాదవ్ సూచించారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టిలకు రుణం మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయిం తీసుకుందని చెప్పారు. ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 17వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని, ఏప్రిల్ 6 నుంచి 30 తేదీ వరకు లబ్ధిదారుల ఎంపిక యూనిట్ల కేటాయింపుల ప్రక్రియ జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను పట్టించకోకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు వేల కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించినందుకు ప్రత్యేకంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బేగంపేట కార్పొరేటర్

తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న బేగంపేట కార్పొరేటర్ దంపతులు మహేశ్వరి శ్రీహరి.

బేగంపేట మార్చి 19,ప్రభాతవార్త

తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారిని బుధవారం బ్రేక్ సమయంలో బేగంపేట కార్పొరేటర్ దంపతులు టి.మహేశ్వరి శ్రీహరి దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని కోరుకున్నామని కార్పొరేటర్ మహేశ్వరి తెలియజేసారు.దేవదేవుని ఆశీస్సులతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నానన్నారు.

ఒత్తిడిలను అధిగమించి పరీక్షలు రాయాలి

బాగ్‌లింగంపల్లిలో అంబేద్కర్ స్కూల్‌లో పాల్గొన్న విద్యార్థులు, ప్రిన్సిపాల్ తదితరులు

చిక్కడపల్లి మార్చి 19 ప్రభాతవార్త: వత్తిడిలను అధిగమించి పరీక్షలను రాసి విజయం సాధించాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టా శేఖర్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు హాల్‌టికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ పదవ తరగతి అనేది జీవితంలో ఒక్క ముఖ్యమైన గట్టమని, ఈ దశలో విద్యార్థులు ఎంతో పట్టుదలతో చదువుకొని మంచి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో రాయాలని. ఎలాంటి ఒత్తిడిలకు లోనుకాకుండా రాయాలన్నారు. విద్యార్థుల పట్ల యాజమాన్యం ఎంతగానో ప్రోత్సహిస్తూ అందుకుకావాల్సిన సహకారాన్ని అందించడం విశేషం. ఈ సందర్భంగా పరీక్షలను రాసే విద్యార్థినీ విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్, జామెంట్రీ బాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల మానేజ్మెంట్, డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొని ఎగ్జామ్స్ రాయబోతున్న విద్యార్థులకి అల్ది బెస్ట్ తెలియజేస్తూ ముగించారు.

ఆలిండియా హ్యుమన్‌రైట్స్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా సిరిగిరి శ్యామ్

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త: ఆలిండియా హ్యుమన్‌రైట్స్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా బిఆర్ఎస్ సీనియర్ నేత సిరిగిరి శ్యామ్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎంయు.దువా ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా రామ్‌నగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై నమ్మకంపై జాతీయ స్థాయిలో ఉన్న హ్యుమన్‌రైట్స్ సంస్థకు నగర అధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందనానన్నారు. ప్రజలకు మానవ హక్కులను వివరించడంతో పాటు వారిలో చైతన్యం కలిగించే కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తానని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడటానికి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తానన్నారు.

పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడానికే 'రాజీవ్ యువ వికాసం'

హైదరాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: ప్రజల అభివృద్ధి, సంక్షేమ కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం బడ్జెట్‌లో 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రవేశపెట్టిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం సిఎం బడ్జెట్‌లో 6 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఈ పథకంతో యువతకు ఉపాధి, యువతను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యమని, అభినందనీయమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నిమ్స్‌కు సోలార్ ప్యానెల్స్ అందజేత

పంజగుట్ట, మార్చి 19 (ప్రభాతవార్త): హైదరాబాద్‌కు చెందిన అకార్డియన్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అకృతి, నిమ్స్ ఆసుపత్రికి నిర్మాణ్ ఎన్జీఓ ద్వారా 20 లక్షల రూపాయాల విలువ చేసే సోలార్ ప్యానల్స్ ను విరాళంగా అందచేశారు. అకార్డ్ మరియు నిర్మాన్ సంయుక్తంగా నిమ్స్‌లోని డయాలసిస్ కేంద్రానికి సౌర విద్యుత్తును అందించే "ప్రాజెక్ట్ గ్రీన్ డయాలసిస్ ఇనిషియేటివ్" అనే సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేసారు. ఇది 50 కిలోవాట్ల సామర్థ్యం గల సౌర వ్యవస్థ ఇది రోజుకు 200 యూనిట్లను ఉత్పత్తి చేస్తుంది. నెలకు 65000 ఆదా అవుతుంది. (200 యూనిట్లు 30 రోజులు 6,000 యూనిట్లు, యూనిట్‌కు 10.8 రూపాయలు). ఈ 200 యూనిట్ల సౌరశక్తిని 40 సెషన్ల డయాలసిస్‌కు ఉపయోగించొచ్చు.ఈ కార్యక్రమంలో నిమ్స్ డైరెక్టర్ నగరి భీరప్ప మాట్లాడుతూ ఈ సోలార్ పవర్ వలన ఎంతో విద్యుత్ ఆదా కావడమే కాకుండా డయాలసిస్ రోగులకు ఎలాంటి అంతరాయం లేకుండా సేవలందించవచ్చని తెలియచేస్తూ దాతలను ప్రతేకంగా అభినందిస్తు ధన్యవాదాలు తెలియచేసారు.

మందకృష్ణ పోరాటం వల్లనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

ఖానాపూర్ గ్రామంలో మందకృష్ణ మాదిగ ఫొటోకు పాలాభిషేకం చేస్తున్న మాదిగ సోదరుల దృశ్యం

రాంనగర్ చౌరస్తాలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన దృశ్యం

నార్సింగి, మార్చి 19 ప్రభాతవార్త : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అలుపెరుగని మూడు దశాబ్దాల పోరాటం వల్లనే నేడు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధ్యపడిందని ఖానాపూర్ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామేశ్వరం నర్సింహ్మ పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం ఖానాపూర్ గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద "మందకృష్ణ మాదిగ" చిత్ర పటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ సోదరులంతా కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.గణేష్, పెద్దపులి కిషన్, నరేందర్, పి.శంకర్, ఎల్.దేవదాస్, డి.రాఖేష్, బిక్షపతి, గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ చౌరస్తాలో ...

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త: ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు మాదిగ ఉప కులాల వందేళ్ల భవిష్యత్తు కోసం ఉద్యమం చేపట్టి విజయం సాధించిన ఘనత మంద కృష్ణమాదిగకు దక్కుతుందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గండి కృష్ణ మాదిగ, ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జల రాజశేఖర్ మాదిగ అన్నారు. బుధవారం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవ చట్టబద్ధతకై ఆమోదం పొందిన సందర్భంగా డివిజన్ ఇంచార్జ్ రోషన్ వినాయక రావు మాదిగ ఆధ్వర్యంలో రాంనగర్ చౌరస్తాలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నేతలు చిలక ఎల్లయ్య మాదిగ, ముచ్చనపల్లి రాములు మాదిగ, తొట్ల గోపి మాదిగ, లక్ష్యం గల్లా నర్సింగరావు మాదిగ, అమ్ముగూడెం దశరథ్ మాదిగ, మీసాల శంకర్ మాదిగ, అల్లగూడ సాయిలు మాదిగ, దేశ్ పాండే నాగరాజు మాదిగ,మహంకాళి వెంకటయ్య మాదిగ, నరేష్ మాదిగ, కలవాలా కుమారస్వామి మాదిగ,కుమ్మరి శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో...

అల్వాల్, మార్చి 19 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోద ముద్ర వేయడంతో ఎమ్మార్పీఎస్ నేతలు సంబురాలు జరుపుకున్నారు. దశాబ్దాలు కాలంగా సాగించిన పోరాట ఫలితమని తెలిపారు. మంద కృష్ణ మాదిగకు మాత్రమే సాధ్యమైందన్నారు. అల్వాల్ మీ సేవా చౌరస్తా వద్ద తమ అధినేత చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉద్యమ అమర వీరులకు ఈ విజయాన్ని అంకితం ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జితేందర్‌నాథ్ నేతలు అశోక్ రెడ్డి, రాంచందర్ మాదిగ, బచ్చల కూర స్వామి, సిఎల్ యాదగిరి, ఆనంద్ పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి మారెట్ వద్ద...

కంటోన్మెంట్,మార్చి 19 ప్రభాతవార్త: ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం హర్షనీయమని బోయిన్‌పల్లి మారెట్ వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్, కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీకిషన్ మాదిగలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో బిల్లును ఆమోదించినందుకు బుధవారం బోయిన్‌పల్లి మారెట్ వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్, కాంగ్రెస్ అధినేత్రి,సోనియా గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్తాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన ప్రభుత్వ బడ్జెట్

-కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త: తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ఇది అని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ విమర్శించారు. కాంగ్రెస్ అభయ హస్తం 6 పథకాల మాదిరిగానే రాష్ట్ర బడ్జెట్ వుందని, బుధవారం కార్పొరేటర్ కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్‌తో కలిసి విలేకరులతో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రవేశ పెట్టిన రెండవ బడ్జెట్ రాష్ట్ర ప్రజల అభివృద్ధికి ఆమోదకరంగా లేదనే విషయం మరోసారి రుజువైందని, బడ్జెట్‌లో పేదలకు, రైతులకు, మహిళకు మొండి చెయ్యి చూపిందన్నారు. ఆచరణసాధ్యంకాని హామీలను అమలు చేస్తూ, ముఖ్యంగా మహిళలకు రూ.2500 మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిర మ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత పథకం ద్వారా రూ.4వేల పెన్షన్ హామీలన్నీ ప్రసంగాలకే పరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఏ విధంగా ఉపయోగ పడుతుందో ఒక సారి ఆత్మపరిశీలన చేసుకోవాలని కార్పొరేటర్ గారు సూచించారు. గత ప్రభుత్వ నిర్వాకానికి ఇప్పటికీ కనీస వేతనాలకు నోచుకోని పలు విభాగాల ప్రభుత్వ ఉద్యోగులు,ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశ పెట్టే బడ్జెట్ పై ఆశలు పెట్టుకున్న ఉద్యోగులకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశం లో కార్పొరేటర్ గారితో పాటు బిజెపి గారు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.వినయకుమార్

వైభవంగా జెడ్‌పిహెచ్ఎస్ నిజాంపేట్ వార్షికోత్సవ వేడుకలు..

నిజాంపేట్, మార్చి 19, ప్రభాతవార్త

జెడ్‌పిహెచ్ఎస్ నిజాంపేట్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్షికోత్సవ కార్యక్రమాలు అంటే కేవలం కాన్వెంట్ స్కూళ్లలో మాత్రమే చూస్తాం, కానీ నేడు ఇక్కడ, ఈ పాఠశాలలో కాన్వెంట్ స్కూల్ కి మించి ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. చక్కటి ప్రతిభ కలిగి, విశేషమైన అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యబోధన జరుగుతుందని, విద్యార్థులు అందరూ చక్కగా చదువుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదిగి, మన నిజాంపేట్ కార్పొరేషన్‌కి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. బాచుపల్లి మండల విద్యాధికారి ఎం.వి.వి. రామకృష్ణ మాట్లాడుతూ రేపు జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు చక్కటి ప్రతిభాపాటవాలు కనబరిచి జిల్లాలో మన బాచుపల్లి మండలంను మొదటి స్థానంలో నిలపాలని తెలియజేశారు. పిఆర్‌టియుటిఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, వారి ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సమాజంలో స్త్రీ మూర్తి పాత్రను తెలియజేస్తూ "మగువా, మగువా" పాటకి విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం సంఘ జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి, పిఆర్‌టియుటిఎస్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, టిఎస్‌యూటిఎఫ్ ప్రధాన కార్యదర్శి మదన్, ఎస్‌టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విట్టల్, పిఆర్‌టియుటిఎస్ బాచుపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్శగళ్ళ నర్సిములు, మాలి ప్రమోద్ కుమార్ రెడ్డి, పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర బాధ్యులు శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఠాగూర్, ప్రదీప్ సింగ్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి, మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ నీలాగోపాల్‌రెడ్డి

క్రీడలకు రూ.465కోట్లు కేటాయించడం హర్షణీయం

-తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

ఎల్బీస్టేడియంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న శివసేనారెడ్డి తదితరులు

హైదరాబాద్, మార్చి 19,ప్రభాతవార్త: క్రీడలకు 465 కోట్లు కేటాయించడము గత బడ్జెట్ కన్నా 100 కోట్లు అధికం చేయడం పట్ల తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు బుధవారం క్రీడాకారులు క్రీడా శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో పది సంవత్సరాలు నిర్లక్ష్యానికి గురైన క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈసందర్భంగా యావత్ తెలంగాణ క్రీడా కుటుంబ సభ్యులంతా ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని తెలిపారు. పెంచిన బడ్జెట్‌తో గ్రామీణ క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, క్రీడా సదుపాయాలు, క్రీడాకారులకు ప్రోత్సాహం, క్రీడా కార్యక్రమాల రూపకల్పన, మైదానాల నిర్వహణ, క్రీడ సామాగ్రి పంపిణీ, లాంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ వివిధ వినూత్న కార్యక్రమాలు రూపొందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్లు కె ఆర్ బి బట్టర్,అశోక్ కుమార్,కళ్యాణి, పిఆర్ఓ సురేష్ కాలేరు, ఎల్బీ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బడ్జెట్ లో రూ.20 వేల కోట్లు ఏవీ..?

-బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బడ్జెట్ లో 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి బడ్జెట్‌లో ఒక్కరూపాయి కూడా కేటాయించలేదని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ విమర్శించారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదు సంవత్సరాల్లో బిసి కులాల ప్రజలకు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ లో కేటాయించి బిసి కులాల ఆర్థిక, రాజకీయ సామాజిక సాంస్కృతిక అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు తిసుకుంటామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ప్రకటించిన గత బడ్జెట్ లో 9 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు పేపర్ పై ప్రకటించినా బిసి కులాల కార్పొరేషన్ లకు నయా పైసా విడుదల చేయలేదని దండి వెంకట్ విమర్శించారు. ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 11 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు ప్రకటించిన ఆచరణలో చిత్తశుద్ధిలో శూన్యమేనని తెలిపారు.విద్య ,ఉపాధి, వైద్య అభివృద్ధి కోసం తగిన విధంగా నిధుల కేటాయింపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ట్రాఫిక్ కానిస్టేబుల్

నార్సింగి, మార్చి 19 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ కాలు విరిగింది. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గండిపేట మండలం నార్సింగి ప్రాంతానికి చెందిన ట్రాఫిక్ కానిస్టేబుల్ తన ద్విచక్రవాహనంపై ఔటర్ సర్వీస్ రోడ్డుపై నార్సింగి నుంచి గచ్చిబౌలి వైపుకు వెళ్తున్నాడు. వెనుక నుంచి అతి వేగంగా దూసుకు వచ్చిన ఆటో ఇతడి ద్విచక్ర వాహనంను ఢీకొంది. ఈ సంఘటనలో కానిస్టేబుల్ ఎడమ కాలు విరిగింది. ప్రమాదం జరిగిన తరువాత సదరు ఆటో డ్రైవర్ పారిపోతుండగా వాహనదారులు పట్టుకొని నార్సింగి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అధికారికంగా పద్మశ్రీ డా. నటరాజ రామకృష్ణ జయంతోత్సవాలు

- ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య అలేఖ్య పుంజాల

రవీంద్రభారతి, మార్చి 19 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్రనాట్య సృష్టికర్త, పేరిణి పునరుద్ధరణ ప్రఖ్యాత నాట్యగురు పద్మశ్రీ డా. నటరాజ రామకృష్ణ 102వ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా అధికారికంగా ఈ నెల 21వ తేదీ రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహిస్తున్న నృత్యనివాళి అని అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య అలేఖ్య పుంజాల తెలిపారు. తారామతి బాలాదరిని అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత నటరాజ రామకృష్ణకే దక్కుతుందని, ఎన్నో నాట్యగ్రంథాలు రచించి తరతరాలకు నాట్య విజ్ఞానాన్ని అందించారని ఆమె కొనియాడారు. ఈ మేరకు రవీంద్రభారతి ప్రాంగణంలోని కళాభవన్‌లో సంగీత నాటక అకాడమీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె అకాడమీ కార్యదర్శి బి.మనోహర్, ఓఎస్డీ ఆర్. వినోద్‌కుమార్‌లతో కలిసి సంబంధిత కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించి ఆయా విషయాలను వెల్లడించారు. 21వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటలకు ఉత్సవాలు ప్రారంభమవుతాయని, సదస్సు, పత్రసమర్పణల అనంతరం సాయంత్రం జరిగే వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తదితరులు విచ్చేసి కళాకారులను సత్కరిస్తారని ఆమె వివరించారు.

ప్రముఖ నాట్యగురువు, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీతలు డా. కళాకృష్ణ, డా. జొన్నలగడ్డ అనూరాధ, గంధం బసవ శంకర్ తదితరులు అభినయ పూర్వక పత్ర సమర్పణ కావించనున్నారని, ప్రముఖ నాట్యగురువు డా. రమా భరద్వాజ్ నవగ్రహ అవతరణం ప్రదర్శిస్తారని, నటరాజ రామకృష్ణ శిష్యులు పేరిణి శివతాండవం, ఆంధ్ర, లాస్య నృత్యాలు ప్రదర్శిస్తారని డా. అలేఖ్య పుంజాల పేర్కొన్నారు.

సిసి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

పూర్తికానీ సీసీ రోడ్లు

జగద్గిరిగుట్ట, మార్చి 19, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శివనగర్‌లో సీసీ రోడ్డు పనులపే త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ బుధవారం సంబంధిత అధికారులు డిప్యూటీ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిఈ, డివిజన్ ఏఈలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివానగర్‌లో జరిగే అభివృద్ధి పనుల్లో భాగంగా సిసి రోడ్ పనులను జరగకుండా ఆపాలని కొంతమంది అధికార పార్టీ నాయకులు ఫోన్లు చేసి పనులు నిలిపివేయాలని కోరినారని అధికారులు తన దృష్టికి తీసుకొస్తున్నారని తెలిపారు. గాజులరామారం సర్కిల్ 26 డిప్యూటీ కమిషనర్ ఇప్పటికైనా స్పందించి జగద్గిరిగుట్ట డివిజన్‌లోని శివానగర్‌లో సీసీ రోడ్డు పనులు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే పనులు ప్రారంభించాలని కోరారు. సిసి రోడ్ పనులు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున జోనల్ కమిషనర్ ఆఫీస్ ఎదురుగా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శివనగర్ అధ్యక్షులు నాగరాజు, విట్టల్, భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

విశ్వనగరాభివృద్ధిని బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించారు

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

జీడిమెట్ల, మార్చి 19, ప్రభాతవార్త

తెలంగాణ బడ్జెట్ సమావేశంలో భాగంగా బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్లో మహానగరాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా విడుదల చేసిన

ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించాలి : మహేశ్,కిషోర్

జెబిఎస్ వద్ద ధర్నా చేస్తున్న ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులు

కంటోన్మెంట్,మార్చి 19 ప్రభాతవార్త: ఆర్టీసి సంస్థలో 35 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆర్టీసి విశ్రాంతి ఉద్యోగుల సంఘం నేతలు ఎం.కిషోర్ కుమార్, తల్ల ప్రగడ మహేశ్, కె.దుర్గయ్యలు డిమాండ్ చేశారు. ఆర్టీసిలో పదవి విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలి డిమాండ్ చేస్తూ బుధవారం సికింద్రాబాద్ జెబిఎస్ ఈడి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 పే స్కేల్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల యూ లీవ్ ఎన్క్యాష్ మెంట్, డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. విశ్రాంతి ఉద్యోగులను సూపర్ లగ్జరీ, డిలక్స్లలో ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతలు కె.ఎం.ఎస్.రెడ్డి, కె.వి.రామ్నర్సయ్య, పత్తి చంద్ర మౌళి, రమణయ్య, ఇప్పల రాములు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈడి, సికింద్రాబాద్ ఆర్.ఎం. పేషీలో వినతిపత్రం అందజేశారు.

స్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

మారేడ్‌పల్లి హిందూ స్మశాన వాటికలో లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న హిందూ స్మశాన వాటికలలో మౌళిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. బుధవారం మారేడ్‌పల్లిలోని హిందూ స్మశాన వాటికలో ఎమ్మెల్యే తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తన సొంత నిధులతో లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన షెడ్డును, లేబర్ క్వార్టర్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ యార్డు కమిటీ అధ్యక్షులు వెంకట్ స్వామి,కేర్‌టేకర్ సదానంద్, కమిటీ మెంబర్లు పనస సంతోష్, ప్రతినిధులు ఉమా శంకర్, జి.హంసరాజ్, లక్ష్మణ్, ముత్యాలు, కాంగ్రెస్ నాయకులు చిరబోయిన సంతోష్ యాదవ్, ధనలక్ష్మి, నాగేశ్‌యాదవ్, డి.బాబురావ్, శివ, జగ్గం మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా రాష్ట్ర బడ్జెట్ : ఎమ్మెల్యే శ్రీగణేష్

2025-26 ఆర్థిక సంవత్సరానికి అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను విజయంతంగా ప్రవేశపెట్టినందుకు బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ బడ్జెట్‌లో దళితులకు, బిసీలకు బారీగా నిధులు కెటాయించి వారి అభివృద్ధికి బాటలు వేసినందుకు భటి ్టకి అభినందనలు తెలిపారు.

సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే తలసాని

ఎల్ఓసి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట,మార్చి 19 ప్రభాతవార్త: మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బన్సీలాల్‌పేట్‌కు చెందిన శరణ్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యానికి మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని బుధవారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తలసాని చేతుల మీదుగా బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లక్ష్మిపతి, జనార్ధన్, అభిషేక్, రాజు, ఉదయ్ పాల్గొన్నారు.

బిసిలకు 42శాతం కేటాయించాలి : నందిపేట రవీందర్

జీడిమెట్ల, మార్చి 19, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నందుకు రాబోయే స్థానిక ఎన్నికలలో పోటీ చేయబోయే అన్నిపార్టీలు బీసీలకు 42శాతం కేటాయించాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపేట రవీందర్ కోరారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ చేయడంపై లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపేట రవీందర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల్లో కొన్ని కులాలకు మాత్రమే సీట్లు కేటాయించకుండా, దామాష పద్ధతిలో సీట్లు కేటాయించాలని అన్నారు. దామాష పద్ధతిలో సీట్లు కేటాయించాలని అన్నారు. దామాష పద్ధతినా అభ్యర్థులను కేయాయించకపోతే బీసీల్లో ఉన్న ఉపకులాలకు, తక్కువ జనాభా ఉన్న కులాలకు అన్యాయం జరిగే ప్రమాదముందని తెలిపారు. బీసీల్లో ఉన్న 90శాతం కులాలకు రాజకీయ ప్రతినిధ్యం లభించలేదని ఈ విషయం అన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని అన్నారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక గొప్ప పరిణామమని తెలిపారు. ఈ నిర్ణయంలో తమ సంపూర్ణ మద్దతును ప్రకటించిన పార్టీలన్నిటిని అభినందిస్తున్నామని అన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

సీఎం చిత్రానికి పాలాభిషేకం చేస్తున్న నేతలు

అల్వాల్, మార్చి 19 ప్రభాతవార్త:

బీసీ రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత, రాజీవ్ వికాస్ పథకానికి అసెంబ్లీలో ఆమోద ముద్ర పడడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు అంబరాన్ని తాకాయి. మూడు బిల్లులకు ఆమోద ముద్ర పడడంతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు నేతలు పాలాభిషేకం చేశారు. చారిత్రాత్మకమైన బిల్లులను ఆమోదింప చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రను సృష్టించిందని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జితేందర్‌నాథ్ నేతలు అశోక్ రెడ్డి, సిఎల్ యాదగిరి,లక్ష్మీకాంత్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి,కృష్ణాగౌడ్, రాజసింహారెడ్డి, ఉదయ్, వీనస్ మేరి, లావణ్య పాల్గొన్నారు.

విఎన్ఆర్ విజేఐటీలో ఘనంగా సిన్టిలేషన్స్ 25 వేడుకలు

నిజాంపేట్, మార్చి 19, ప్రభాతవార్త

ప్రగతినగర్లోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో సిన్టిలేషన్స్ 25 పేరిట రెండు రోజుల పాటు వార్షిక సాంస్కృతికోత్సవం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు "థీయరీ" బ్యాండ్ తమ సంగీత కార్యక్రమంతో ఆహూతులను విశేషంగా అలరించారు. కళాశాల విద్యార్థులు సాయి వల్లభ "తెలుగు ఇండియన్ ఐడల్" పోటీదారు. సాహితి అడపా స్టార్ మా "సూపర్ సింగర్" ఫైనలిస్ట్, హారికా సాయిమణి "పాడుతా తీయగా" పోటీదారు. తమ గానంతో వేల మంది ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సాంస్కృతికోత్సవంలో భాగంగా వోగ్ వోయాజ్ పేరిట ఫ్యాషన్ వాక్ జరిగింది. కళాశాలకి చెందిన శాస్త్రీయ నృత్య విద్యార్థి కూటామి "నృత్యతరంగ్" సభ్యులు తమ నాట్యంతో ప్రేక్షకులకు ఆనందాన్ని కలిగించగా "హైదరాబాద్ హాప్ కన్వెన్షన్" పేరిట నిర్వహించిన హిప్హాప్ డాన్స్ పోటీలో సిబిఐటి కళాశాలకి చెందిన విద్యార్థి కూటమి గెలుపొందినట్టు నిర్వాహకులు తెలిపారు. రెండవ రోజున సంప్రదాయ వస్త్రాలంకరణతో విద్యార్థినీవిద్యార్థులు కళాశాల అంతా కలియతిరుగుతూ సందడి చేయగా "కేరళ బ్యాండ్" సభ్యులు తమ సంప్రదాయ సంగీతంతో మరింత ఆకట్టుకున్నారు. విద్యార్థులందరూ రంగురంగుల దుస్తుల్లో క్యాంపస్ కి కొత్త కళలు తీసుకొచ్చారు. సాంస్కృతికోత్సవంలో భాగంగా అధ్యాపకుల కోసం కళాశాల సంగీతకూటమి "క్రెసెండో" నిర్వహించిన అంత్యాక్షరి పోటీలో ఎలెక్ట్రానిక్స్ అండ్ ఇన్స్రుమెంటేషన్ ఇంజినీరింగ్ (ఈఐఈ) విభాగానికి చెందిన జట్టు గెలుపొందింది.

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్

సైఫాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: నేరస్థులకు అండగా ఉంటూ అరాచకాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి తెలంగాణ పోలీస్ శాకకు మాయని మచ్చగా ఉన్నారని, అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హరి ప్రసాద్‌రెడ్డి ఖాకి డ్రస్ వేసుకుంటూ క్రిమినల్ పనులు చేయిస్తున్నారని, ఆయన అరాచకాలు అన్ని, ఇన్ని కాదని, దొంగల ముఠాను ఏర్పాటు చేసుకుని, దొంగతనాలు చేయించి, అందులో వాటాలు పొందుతున్నారని, ఇందుకు సంబంధించిన అన్ని కాల్ రికార్డింగ్స్ కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. అలాగే నిందితుల నుంచి, బాధితుల నుంచి ఇలా రెండు వైపుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇలాంటి ఘటనలపై తెలంగాణ రాష్ట్ర డిజిపి ఎస్ఐ అరాచకాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఈ నెల 12వ తేదీన ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసి వారం రోజులు గడిచిన డిజిపి అతనిపై ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తక్షణమే అతినిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బాధిత రైతులు ఎల్లయ్య, శ్రీశైలంయాదవ్, రాజుగౌడ్, విష్ణువర్ధన్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను వేగవంతం చేయాలి

-బానుక నర్మద

కంటోన్మెంట్,మార్చి 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పెండింగ్ సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ సూచించారు. బుధవారం బోర్డు కార్యాలయంలో ఆమె ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమావేశమై పలు సూచనలు ఇచ్చారు. పాడైన రోడ్లు, మ్యాన్‌హోల్స్ నిర్మాణం పనులను మరమ్మత్తులు చేయాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. వార్డుల వారిగా బస్తీ బాట నిర్వహించి అక్కడ నెలకొన్న సమస్యలను అక్కడే పరిష్కారం అయ్యే విధంగా ఇంజనీర్లు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీర్లు ఉమా శంకర్, ఫణికుమార్, రాజేశ్వర్, క్రిష్ణసాగర్, దినేశ్, జిష్ణు,శ్రీనివాస్, తరుణ్ రెడ్డి, శివాజీలు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే

చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే

అల్వాల్, మార్చి 19 ప్రభాతవార్త: సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారులకు బుధవారం అందించారు. అల్వాల్ డివిజన్‌కు చెందిన సుకన్య, నాగేష్‌కు 37వేలు, 18వేలు చొప్పున కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేలు సంయుక్తంగా ఇచ్చారు. అనారోగ్యంతో బాద పడుతూ ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితి ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని వారు స్పష్టం చేశారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం : కృష్ణ

సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెహిదీపట్నం, మార్చి 19, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ కార్వాన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు కూరాకుల కృష్ణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడంతో గుడిమల్కాపూర్ లక్ష్మీ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కూరాకుల కృష్ణ మాట్లాడుతూ..గత ప్రభుతం హయాంలో బీ.సీలకు అన్ని విధాలుగా అన్యాయం జరిగిందని ఆరోపించారు. బీసీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు. బీసీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. అందుకే అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదింప చేయడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింగ్ గౌడ్, అబ్దుల్, రామ్ కుమార్, ప్రేమ్ కిషోర్, పరమానందం, శ్రీకాంత్, వంశీ, వనజ, షకీలా, దుర్గ, శారద, గిరిజ, అనిత, లక్ష్మి కార్యకర్తలు ఉన్నారు

బలహీన వర్గాలపై కపట ప్రేమ చూపిస్తే సహించం

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

ముషీరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: ఏ పార్టీ అయినా బలహీన వర్గాలపై కపట ప్రేమ చూపిస్తే తెలుగుదేశం పార్టీ సహించదని ఆ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా స్పష్టం చేశారు. బుధవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పేరుతో కొండంత ప్రచారం చేసి, బలహీన వర్గాల లెక్క తేల్చకుండానే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటూ బిల్లు పెట్టి రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆరోపించారు. నిన్నటి వరకు ఒంటెద్దు పోకడకు పోయి, బిల్లు పార్లమెంటుకు పంపిన తర్వాత అఖిల పక్షాన్ని తీసుకుని ఢిల్లీకి వెళ్తామని ముఖ్యమంత్రి ప్రకటించటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడక ముందు రాజ్యాధికారం కేవలం కొన్ని అగ్రవర్ణాల చేతిలోనే ఉండేదని, అగ్రవర్ణాలకే పరిమితమైన రాజకీయ అధికారాన్ని బడుగు బలహీన వర్గాల ఇంటి ముందుకు తీసుకువచ్చిన ఘనత టీడీపీదేనని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రధాన లక్ష్యం బలహీన వర్గాల సంక్షేమమేనని, టీడీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ప్రధానితో చర్చించి, బీసీ బిల్లు అయ్యే విధంగా ప్రయత్నిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, బాలరాజ్ గౌడ్,ఎస్.ప్రకాష్, కట్ట రాములు, సుక్రవేది పాల్గొన్నారు.

విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

-టిఎస్‌యూటిఎఫ్ డిమాండ్

ముషీరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15శాతం హామీకి ఆమడదూరంలోనే విద్యారంగానికి నేటి బడ్జెట్‌లో నిధులు కేటాయించారని టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు చావ రవి, ఎ.వెంకట్‌లు ఆరోపించారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇచ్చిన హామీ ప్రకారం విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యకు 19464 కోట్లు, ఉన్నత విద్యకు 3,643 కోట్లు కేటాయించారు కానీ విద్యాశాఖ పరిధిలో ఉన్న 26,067 పాఠశాలలను గాలికొదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతోందన్నారు. గురుకులాల్లో చదివేది కేవలం 5.5 లక్షల మంది మాత్రమేనని, ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 16లక్షల మంది ఉన్నారని గుర్తు చేశారు. గతేడాది కంటే బడ్జెట్ స్వల్పంగా పెరిగినప్పటికీ, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుకునే పాఠశాలలకు ఈ నిధులు ఏమాత్రం సరిపోవని స్పష్టం చేశారు. విద్యాశాఖ పరిధిలోని పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు, మెరుగైన మధ్యాహ్న భోజనం అందించేందుకు,నాణ్యమైన విద్యను అందించటానికి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా 15శాతం నిధులు కేటాయించాల్సిందేనని డిమాండ్ చేశారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నుల అందజేత

మెహిదీపట్నం, మార్చి 19, ప్రభాతవార్త : విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలంటే సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ప్రశ్నలను అన్నింటిని రాయగలుగుతామని బిజెపి గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు గంజి రఘునాథ్ అన్నారు. ముస్తాయిదుపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బేటి బచావో..బేటి పడావో కార్యక్రమంలో 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పరీక్ష పాడ్స్, పెన్నులను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గంజి రఘునాథ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఇతర విషయాలను పట్టించుకోకుండా పరీక్షలను దృష్టిలో పెట్టుకొని చదవాలని కోరారు. అప్పుడే పరీక్షల్లో విజయం సాధిస్తామని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత పొందుతేనే ఉన్నత చదువులు అభ్యసించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 80 విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష పాడ్స్ పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివరత్నం, రాధాకృష్ణ, శ్రీకాంత్ సాగర్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

సమాజ్‌వాది పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్‌ను కలిసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ

హైదరాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనగణలో కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని నేడు ఢిల్లీలో సమాజ్‌వాది పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్‌ను బీసీ జాతీయ నేతలు ప్రతినిధుల బృందం భేటీ అయ్యి చర్చలు జరిపారు. ఈ ప్రతినిధి బృందంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ నేతృత్వంలో జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్, మినప్పూరి ఉదయ నేత రక్షక దళ్ చైర్మన్ బోను దుర్గా నరేష్, ఆంధ్రప్రదేశ్ బీసీ అధ్యక్షులు విజయ్ రాఘవేందర్ బిక్షపతి నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు. వీరితో పాటు ఈ బృందం పార్లమెంట్ సభ్యులు మల్లు రవి. కెఆర్.సురేష్ రెడ్డి. రేణుక చౌదరి. నిరంజన్ రెడ్డి. డీకే అరుణ. ఈటెల రాజేందర్‌లను కలిసి చర్చలు జరిపారు.

సిఎం ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ కళాకారులకు న్యాయం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అన్వోజ్ వెంకటేష్

సైఫాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళాకారులకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగ కళాకారుల గురి ంచి ప్రస్తావించాలని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు సంఘం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. లేని పక్షంలో రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన 1000 మంది కళాకారులతో ఇందిరాపార్కు ఎదుట ధర్నా చేపడతామని సంఘం నాయకులు హెచ్చరించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అన్వోజ్ వెంకటేష్, నకిరేకంటి కిరణ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసలు, సిసలైన కళాకారులను గుర్తించకుండా ఉద్యోగాలు కల్పించకుండా తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. కాగా రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు గాంధీభవన్‌లో నిరుద్యోగ కళాకారులకు తమ ప్రభుత్వం రాగానే న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఏడాదిన్నర అవుతున్నదని, ఈ లోగా కళాకారులు, వారి పిల్లలు దుర్భర దారిద్ర్య జీవితాన్ని గడుతున్నారని, ఇప్పటికైనా కళాకారులను అదుకోని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలపై రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలకు అనేక సార్తు విజ్ఞప్తి చేశామని, వారంతా తమ సమస్యను సిఎం దృష్టికి తీసుకువెళతామని చెప్పారని, కాని ఇంతవరకు ఏలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ కళాకారులు ఒక వెయ్యి మంది ఉన్నారని, వీరి తెలంగాణ సాంస్కృతికి సారధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు కోరారు. తినడానికి తిండి లేక, ఉండటానికి ఇల్లు లేక పిల్లలను పోషించుకోలేక కనీళ్ళతో బతికేల్లదీస్తూ చాలా కష్టాలతో జీవిస్తున్నామని, తమ బతుకుల్లో వెలుగులు నింపాలని ఉపాధి కల్పించాలని కనీళ్ళతో వారు సిఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు జవ్వాజీ ప్రవీణ్‌కుమార్, పేరాల యాదగిరి, డా.సలీం, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజమే లక్ష్యం : డాక్టర్ అశోక్ కుమార్ భరద్వాజ్

నిజాంపేట్, మార్చి 19, ప్రభాతవార్త

క్షయ రహిత సమాజమే లక్ష్యమని, క్షయవ్యాధిని నిర్మూలించడానికి చేపడుతున్న కార్యక్రమం ప్రజా ఉద్యమంగా రూపుదిద్దు కోవాలని, వ్యాధిపై అవగాహన కల్పించి నివారణ, నిర్మూలన అంశాలపై ప్రతి ఒక్కరూ తెలుసుకునేలా ఒక సమాచార వ్యవస్థకు రూపకల్పన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని జాతీయ టాస్క్ ఫోర్స్ అధికారి డాక్టర్ అశోక్ కుమార్ భరద్వాజ్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ టాస్క్ ఫోర్స్ అధికారి డాక్టర్ అశోక్ కుమార్ భరద్వాజ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారి డాక్టర్ స్నేహా శుభ వారి బృందం బాచుపల్లి నందు మమతా అకాడమీ అఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, డాట్స్ సెంటర్, పీసీర్ రూమ్ ఇతర విభాగములను సందర్శించారు. వారు ప్రత్యక్షంగా టీబీ కోర్ కమిటీ మీటింగ్‌లో పాల్గొని, క్షయ వ్యాధి నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన కార్యక్రమముల గురించి ప్రస్తావించారు. సమాజంలో క్షయ వ్యాధి అవగాహన, నియంత్రణ, నిర్మూలనకు తమవంతు సాయాన్ని అందిస్తూ ఏంతో బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తూ టీబీ రహిత సమాజంకోసం కృషి చేస్తున్న మమతా అకాడమీ అఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ వైద్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాల అధికారులను, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ పటేల్, డీన్ డాక్టర్ హరి కృష్ణ, డాక్టర్ మేరీ మోజెస్, అసోసియేట్ ప్రొఫెసర్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ నోడల్ ఆఫీసర్ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని అభినందించారు.

మమతా అకాడమీ అఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్‌ను సందర్శించిన బృందం

ఏప్రిల్ రెండవ వారంలో జైల్ల శాఖ స్పోర్ట్స్ మీట్

సైదాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: తెలంగాణ జైల్ల శాఖ ఆధ్వర్యంలో ఆరవ ప్రిజనర్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్‌ను ఏప్రిల్ రెండవ వారంలో నిర్వహించడం జరుతుందని జైల్ల శాఖ అధికారులు ప్రకటించారు. సికాలో బుధవారం జరిగిన కార్యక్రమంలో జైల్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్య మిశ్ర మాట్లాడుతూ ఖైదీలలో పరివర్తన, పునరావసం అనేది జైల్ల శాఖ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. క్రీడలు మానసిక వత్తిడిని తగ

విద్యార్థులు ఆందోళనకు గురికావద్దు : కార్పొరేటర్

హెచ్ఎం సుకన్యతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: పదవ తరగతి విధ్యార్థులు ఎలాంటి వత్తిడికి గురికాకుండా పరీక్షలను ప్రశాంతంగా వ్రాయాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో శంకేశ్వర్ బజార్‌లోని ప్రభుత్వ పాఠశాలను కార్పొరేటర్ అరుణ బుధవారం సందర్శించి పాఠశాలలోని వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పరీక్ష వ్రాసే సమయంలో విధ్యార్థులు ఎట్టి పరిస్థితిలో వత్తిడికి, ఆందోళనకు గురికావద్దన్నారు. ప్రశాంతంగా పరీక్షను వ్రాసినప్పుడే అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాసే అవకాశముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుకన్య తదితరులు పాల్గొన్నారు.

బస్తీలలో సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత

-కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: పేదలు నివసించే సింగరేణి కాలనీలో కనీస సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. సింగరేణి కాలనీ రోడ్డు నెం.14లో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన అనంతరంన కార్పొరేటర్ జంగం శ్వేత మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బస్తీలలో త్రాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, రోడ్లు వంటి కనీస సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను నిర్ధేశిత నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇ శిరీష, హెచ్ఎండబ్లుఎస్ శ్రీనివాస్, బస్తీవాసులు ఖదీర్, నేతాజి నాయక్, సువర్ణ, గణేష్ నాయక్ పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి : నవజీవన్‌రెడ్డి

కార్పొరేటర్‌కు సమస్యలను వివరిస్తున్న కాలనీవాసులు

హయత్‌నగర్, మార్చి 19 ప్రభాతవార్త: నాలుగున్నరేళ్లుగా డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తున్నానని, డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో మిగిలిన పనులను పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటానని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన డివిజన్‌లోని షిరిడీనగర్, పద్మావతి కాలనీలలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా షిర్డీనగర్‌లో కాలనీవాసులు సీసీరోడ్ల సదుపాయం కల్పించాలని కార్పొరేటర్‌ను కోరారు. సీసీరోడ్ల నిర్మాణానికి ప్రణాళికలను రూపొందించాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. శ్రీనివాస కాలనీ నుంచి పద్మావతి కాలనీ వరకు ప్రధాన రోడ్డులో వదరనీటి పైప్‌లైన్ లేకపోవడంతో వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచి ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయా కాలనీవాసులు కార్పొరేటర్‌కు సమస్యను వివరించగా... సాధ్యమయినంత త్వరలో పైప్‌లైన్ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని కార్పొరేటర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రతినిధులు రవీందర్‌రెడ్డి, వీరబాబు, నర్సింహ, అమర్‌నాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మినరసింహస్వామి కళ్యాణోత్సవం

కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే, నాయకులు

హయత్‌నగర్, మార్చి 19 ప్రభాతవార్త: పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని బాచారం గ్రామంలో శ్రీలక్ష్మినరసింహస్వామి కళ్యాణోత్సవం మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. కాళ్యాణోత్సవానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవెలెప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, నాయకులు చామ విజయశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రథోత్సవం ఊరేగింపు

ఊరేగింపులో పాల్గొన్న చిలుక ఉపేందర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మార్చి 19 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ పరిధిలోని శ్రీరామకృష్ణపురంకాలనీలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవము ఊరేగింపు కార్యక్రమం భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారి ఊరేగింపు కార్యక్రమంల రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధు రఉపేందర్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారిణి ఉమారాణి, జగిని రమేష్, తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, సాయికుమార్, రాజుశ్రీవాత్సవ్, లింగస్వామి, మంచుకొండ శ్రీనివాస్, ప్రశాంత్, శ్యామ్‌సుందర్, విజయ్‌భారత్, హరీష్‌కుమార్, భగత్, మల్లేష్, ఉమామహేశ్వరి, విజయలక్ష్మి, నీలిమ, రాధ, విద్యారెడ్డి, జయంతి, శోభ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

తర్క యాంజల్ మార్చి 19(ప్రభాతవార్త) : ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడోత్సవాలు ,భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి పి శివకుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఏ ఐ వై ఎఫ్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రూపొందించిన గోడపత్రికను తురకయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.... భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాద్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా, నేటి కాలంలోనైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి

దోపిడీదారులకు ఉపకరించే, దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ధ్వజమెత్తారు. పోరాట చరిత్ర కలిగిన ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 94వ వర్ధంతి ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా క్రీడోత్సవాలు,డ్రగ్స్, మత్తు పదార్థాల వ్యతిరేక కాంపెయిన్,యువకవి గాయకుల సమ్మేళనం,రక్తదాన శిబిరాలు,సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు, సదస్సులు, ర్యాలీలు, కాగడాల ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ నాయకులు ప్రవీణ్, గోవర్ధన్, వివేక్ ,చరణ్, శివ, అఖిల మోనిక, స్వాతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ వేడుకలు : పరమేశ్వర్‌రెడ్డి

రామంతాపూర్, మార్చి 19 ప్రభాతవార్త : మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీకగా నిలుస్తాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రాత్రి రామంతాపూర్‌లోని వలీకుతుబ్‌షాహీ మసీదులో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లింల, మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ తగు చేయూత అందిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి తౌఫిక్, సీనియర్ నేతలు తవిడబోయిన గిరిబాబు,

రామంతాపూర్ వలీకుతుబ్‌షాహీ మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

అకారపు అరుణ్, కంది శ్రవణ్‌రెడ్డి, గరిక సుధాకర్,లుకాస్, పూస సత్తయ్య, వల్లపు శ్రీకాంత్ యాదవ్, జలీల్‌పాషా, ఉదయ్ భాస్కర్, సతీష్‌గౌడ్,జంగయ్య, జిమ్, సందీప్, అలీమ్, అస్లామ్, అప్జల్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో స్మశానవాటిక స్థలం, నల్లవాగు, దేవాలయ భూమిని కాపాడండి

-జిల్లా కలెక్టర్‌కు మద్ది సబితా రాజశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి

నరూర్‌నగర్, మార్చి 19 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని తమ స్వగ్రామం మామిడిపల్లి గ్రామంలో కబ్జాకు గురైన స్మశానవాటిక స్థలాన్ని, నల్ల వాగును, స్థానిక దేవాలయం భూమిని కాపాడాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ జిల్లెలగూడ మాజీ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. తన భర్త రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్‌రెడ్డితో కలిసి కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చిన మాజీ కార్పొరేటర్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి కబ్జాలకు సంబంధించి ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె తమ సొంత గ్రామమైన మామిడిపల్లి గ్రామంలో యధేచ్ఛగా జరుగుతున్న కబ్జాల పర్వాన్ని కలెక్టర్‌కు వివరించారు. స్థానిక సర్వే నెంబర్ 10లోనున్న గ్రామ స్మశానవాటికకు సంబంధించిన కబ్జా చేసిన వ్యక్తులు ఏకంగా సమాధులను తొలగించి ప్రహరీగోడను నిర్మించారని ఆమె తెలిపారు. కబ్జాల కారణంగా అక్కడే మామిడిపల్లి కొత్త చెరువుకు అనుబంధంగా ఉన్న నల్ల వాగు ఉనికికే ప్రమాదం వాటిల్లుతున్నదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వాగు ద్వారా జల్‌పల్లి పెద్ద చెరువుకు వరద నీరు చేరుతుందనీ అయితే వాగు ప్రవాహానికి అడ్డంగా కబ్జాలు చేయడం వల్ల భవిష్యత్తులో మామిడిపల్లితో పాటు గ్రామానికి అనుకొని ఉన్న శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోకి నీరు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న మద్ది సబితా రాజశేఖర్‌రెడ్డి

చేరే ప్రమాదం ఉందని ఆమె వెల్లడించారు. స్థానికంగా ఉన్న ప్రైవేటు కంపెనీలు వారు అక్రమంగా వాగు స్థలాన్ని కలుపుకున్నారని ఆమె కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అదే విధంగా సర్వే నెంబర్ 32లోనున్న దేవాలయ భూమిని కూడా కొందరు ఆక్రమించి ప్రహరీగోడలను నిర్మించి అందులో ప్లాట్లు చేసి అక్రమ విక్రయాలు చేస్తున్నారని మాజీ కార్పొరేటర్ కలెక్టర్‌కు వివరించారు. ఈ మేరకు మామిడిపల్లిలో జరుగుతున్న కబ్జాల పర్వంపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత స్థలాలను సర్వే చేయించాలని ఆమె కోరారు. స్మశానవాటిక స్థలాన్ని, నల్ల వాగును, దేవాలయ భూమిని కాపాడి మామిడిపల్లి గ్రామానికి న్యాయం చేయాలని ఆమె కలెక్టర్‌ను కోరారు. యధేచ్ఛగా భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని సబితా రాజశేఖర్‌రెడ్డి కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మాజీ కార్పొరేటర్ కందుకూరు ఆర్డీఓ, బాలాపూర్ ఎమ్వార్వోలను సైతం కలిసి వినతి పత్రాలు సమర్పించారు.

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై కాంగ్రెస్, బిజెపి కార్పొరేటర్లు అవాస్తవ ఆరోపణలు మానుకోవాలి

-ఎల్‌బినగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఆలేటి రంగేశ్వరి

సైదాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: ఎల్‌బినగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిపై కాంగ్రెస్, బిజెపి కార్పొరేటర్లు అసత్య ఆరోపణలు మానుకోవాలని ఎల్‌బినగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఆలేటి రంగేశ్వరి అన్నారు. ఆయా డివిజన్లలో ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన బిజెపి, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎమ్మెల్యేపై బురదజల్లడమే ప్రధాన అజండాగా పనిచేస్తున్నారని అన్నారు. ఏ ఒక్క అభివృద్ధి పని చేయని కార్పొరేటర్లు ప్రజల దృష్టిని మరల్చడానికే ఎమ్మెల్యేపై అవాస్తవ, అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారని, సిద్ధాంత పరంగా పూర్తి వైరుధ్యాలున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎల్‌బినగర్‌లో మాత్రం చెట్టాపట్టాలు వేసుకుంటుడడంలోని మతలబు ఏమిటో ప్రజలకు తెలుసుని అన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తే తామేదో పెద్దవాళ్లం అయిపోతామని అనుకోవడం బిజెపి, కాంగ్రెస్ కార్పొరేటర్ల అవగాహన లేమికి నిదర్శనమన్నారు. ప్రజాసేవను మర్చి పోయిన బిజెపి, కాంగ్రెస్ కార్పొరేటర్లు కలెక్షన్ కింగ్‌లుగా మారిపోయారని అన్నారు. నియోజవర్గంలోని ఒక మహిళా కార్పొరేటర్ ఎప్పుడు ఏ పార్టీలో ఉంటుందో ఆమెకే తెలియదన్నారు. నాలుగు సంవత్సరాలలో మూడు పార్టీలు మారిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. మహిళను కాబట్టే తనను అవమానిస్తున్నారని, చీటికి మాటికి గగ్గోలు పెట్టే మహిళా కార్పొరేటర్ ఒక్కసారి తాను చేసే పనులు ఎలాంటివో ఆత్మ పరిశీలన చేసుకోవాలని రంగేశ్వరి హితవు పలికారు.

ఆకాశంపై ఉమ్మి వేస్తే అది తమ మీదనే పడుతుందన్న విషయాన్ని గుర్తెరిగి అను నిత్యం ఎల్‌బినగర్ అభివృద్ధి కోసం పరితపించే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఇప్పటికైనా అనసవరపు ఆరోపణలు మానుకోవా లని, లేకుంటే ప్రజల చేతిలో బిజెపి, కాంగ్రెస్ కార్పొరేటర్లకు గుణపాఠం తప్పదని రంగేశ్వరి హితవు పలికారు.

మేడిపల్లి పిఎస్‌ను సందర్శించిన సిపి సుధీర్‌బాబు

మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులు పరిశీలిస్తున్న సిపి సుధీర్‌బాబు తదితరులు

మేడిపల్లి, మార్చి 19 ప్రభాతవార్త : రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు బుధవారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలించి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి స్టేషన్‌లో కేసుల వివరాలను సిపికి వివరించారు. పోలీస్‌స్టేషన్‌లో నేరాల నివారణతోపాటు, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని రికార్డులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. స్టేషన్ రికార్డులతోపాటు, రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి విభాగాల పనితీరు, సిసి టివి నిర్వహణ అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సిఐ గోవిందరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై ఎమ్మార్పీఎస్ హర్షం

సరూర్‌నగర్, మార్చి 19 ప్రభాతవార్త: శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు బాలాపూర్ మండల రెవెన్యూ కార్యాలయం సమీపంలోనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా దండోరా డప్పులతో తరలివచ్చిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల మూడు దశాబ్దాల కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొర్ర రవి మాదిగ, నాయకులు మస్కూరి సుధాకర్, ఆదిల్ల అమరేశ్, జొన్నాడ యాదయ్య, బోయిని ఎల్లయ్య, డికె నర్సింహ, బాలాపూర్ మండల అధ్యక్షుడు పుట్టగళ్ళ రాము, అధికార ప్రతినిధి వంక ఉపేందర్, ఉపాధ్యక్షుడు చింతుల్ల చిన్న, కన్వీనర్ సంజీవలతో పాటు కప్పాటి శంకర్, ఇబ్రాం భాను, ప్రభాకర్, సూర్జగంటి విజయ్, గట్టు బాలకృష్ణ, చిత్రం శ్రీనివాస్, భాస్కర్, లక్ష్మన్, శంకర్, మహిళా నాయకురాలు జంగిలి ఇందిర, అరుణ తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద డప్పులు వాయిస్తూ సంబరాలు జరుపుతున్న ఎమ్మార్పీఎస్ నేతలు

రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన వన్పల్లి శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న బిజెపి నాయకులు కృష్ణప్రకాష్, వజీర్ కుమార్ తదితరులు

భక్తిశ్రద్ధలతో త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవం

ఉప్పల శ్రీనివాస్ గుప్తను సన్మానిస్తున్న నిర్వాహకులు

ఎల్.బి.నగర్, మార్చి 19 ప్రభాతవార్త: శ్రీశ్రీశ్రీ సద్గురు త్యాగరాజస్వామి వారి 5వ ఆరాధన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. త్యాగరాజ స్వామి ఉత్సవ కమిటీ వాద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్ త్యాగరాజ నగర్ కాలనీలో బుధవారం జరిగిన కార్యక్రమంలో టీపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ...కర్ణాటక సంగీత త్రిమూర్తులైన త్యాగరాజ, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశా'లలో త్యాగరాజస్వామి ఒకరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమరవాయి పరమేశ్, వడ్డేమాను వెంకటేశ్వర్లు, వుండవల్లి సురేందర్, కృష్ణాపురం పామి నేటి స్టేట్ లెవల్ సంగీత విద్వాంసులు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి సిమ్మింగ్ పూల్ పున:ప్రారంభం

వనస్థలిపురం. మార్చి.19.ప్రభాతవార్త. బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ జిహెచ్ఎంసి సిమ్మింగ్ పూల్ లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సచివాలయం నగర్ లోని జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్ గత చలికాలం దృశ్యం మూసి వేయడం జరిగిందని. మళ్లీ వేసవికాలం దృశ్య సిమ్మింగ్ పూల్ ను పునఃప్రారంభించడం జరిగిందని గురువారం నుండి ఉదయం 6:00 గంటల నుంచి 10:00 గంటల వరకు మరియు సాయంత్రం 4:00 గంటల నుంచి 7:00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని అన్నారు ఈత నేర్చుకోవాలని అనుకునేవారు జిహెచ్ఎంసి యాప్ లో 510 రూపాయల రుసుము చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఏఈ రాజ్ కుమార్,సచివాలయ నగర్ కాలనీ అధ్యక్షులు కూర్మారావు, ఎన్‌జపిఓఎస్ అసోసియేట్ ప్రెసిడెంట్ పంపనా వెంకటేశ్వర్లు , ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, సెక్రటరీ స్పోర్ట్స్ శ్రీధర్, కల్చరల్ సెక్రటరీ బాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గోపాల్, ఎన్‌జపిఓఎస్ కాలనీ సభ్యులు వర్దిని మరియు పార్టీ నాయకులు రఘురాం నేత, జైపాల్ రెడ్డి, శ్యాం కుమార్, సుధీర్, సురేష్ కుమార్, తదితరులు ఉన్నారు.

ఇఫ్తార్ విందులు మతసామరస్యాన్ని పెంపొందిస్తాయి: ఎమ్మెల్యే అహ్మద్ బలాల

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల, ఎమ్మెల్సీ రియాజ్, నాయకులు అబ్రార్ తదితరులు

మలక్ పేట ,మార్చి 19, ప్రభాతవార్త: ఇఫ్తార్ విందులో మతసామరస్యాన్ని పెంపొందిస్తాయని మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అజంపుర లో జరిగిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఎమ్మెల్సీ రియాజ్, డివిజన్ ఎంఐఎం నాయకులు అబ్రార్ తదితరులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్కులలో మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ

-కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ

పార్కులో ఏర్పాటు చేస్తున్న చెత్త డబ్బాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ

మలక్ పేట ,మార్చి 19, ప్రభాతవార్త: పార్కులలో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ పేర్కొన్నారు. డివిజన్ లో శాలివాహనగర్ పార్కులో యూసిడి విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చెత్త డబ్బాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్కులకు విచ్చేసే ప్రజలు చెత్తను డబ్బాలలో వేయాలని, పార్కు వాతావరణాన్ని కాపాడాలని కోరారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని సూచించారు. డివిజన్ పరిధిలోని అన్ని పార్కుల్లో మొత్తం 40 చెత్త డబ్బాలు మంజూరు అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజార్ కృష్ణ, పరుశురాం,దినేష్, ఉమేష్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ ఎన్నిక

ఎల్.బి.నగర్, మార్చి 19 ప్రభాతవార్త: శ్రీకోదండరాం నగర్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నూతన కమిటీ గురువారం ఎన్నికయింది. అధ్యక్షునిగా ఎం.లక్ష్మణరావు, ప్రధానకార్యదర్శిగా జే.నారాయణమూర్తి, కోశాధికారిగా వసంతరాజ్‌కుమార్, సలహాదారులుగా ఎస్టి.చారి, బిచ్చినేపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా జగన్మోహన్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీగా జె.రామకృష్ణ, ఎంవిఎల్. ప్రశాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సన్మానించారు.

మహిళా భవన్ పనులు పూర్తి చేయాలి : బన్నాల గీత